# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

అడ్మినిస్ట్రేటివ్ కాంప్ ఆఫీస్, యం.జి.ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు-522 509

## ప్రవేశ ప్రకటన

**ప్రకటన నెం.9350/పాలిటెక్నిక్స్/2017** **తేది: 15.05.2017**

ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయములో మరియు విశ్వవిద్యాలయంచే గుర్తింపు పొందిన ప్రైవేటు వ్యవసాయ పాలిటెక్నిక్ లలో రెండు సంవత్సరముల వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞాన, సేంద్రియ వ్యవసాయ డిప్లొమా కోర్సులకు మరియు మూడు సంవత్సరముల డిప్లొమా ఇన్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్సునకు 2017-18 విద్యా సంవత్సరంలో ప్రవేశం కొరకు అభ్యర్ధుల నుండి దరఖాస్తులు స్వీకరించబడును. దరఖాస్తు, మార్గదర్శక సూత్రాలు మరియు ఇతర వివరాలు వ్యవసాయ విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.angrau.ac.in నుండి పొందగలరు. అన్ని వివరములతో పూర్తి చేసిన దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది: 17.06.2017. వ్యవసాయ పాలిటెక్నిక్ లలో ప్రవేశాలు ఆ సమయంలో ఉన్న ప్రభుత్వ నిబంధనల ప్రకారము జరుగుతాయని అభ్యర్ధులు గమనించగలరు.

**టి.వి. సత్యనారాయణ**
**రిజిస్ట్రార్**

# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

**అడ్మినిస్ట్రేటివ్ క్యాంప్ ఆఫీస్, యం.జి.ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు-522509**

**వ్యవసాయ / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / వ్యవసాయ ఇంజినీరింగ్ / సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్‌ల ప్రవేశ దరఖాస్తు**

**దరఖాస్తులు చేరవలసిన చివరి తేది. 17.06.2017**
**దరఖాస్తులో అడిగిన అన్ని విషయాలు పూర్తిచేసి, పూర్తి చేసిన దరఖాస్తును క్రింది చిరునామాకు పంపాలి.**

పాసుపోర్టు సైజు ఫోటో అంటించాలి

REGISTRAR,
Acharya N.G. Ranga Agricultural University,
Administrative Camp Office,
Vijaya Durga Towers, M.G. Inner Ring Road, Guntur – 522 509

---

1. పూర్తి పేరు :
   (SSC పత్రంలో పేర్కొన్న విధంగా)

2. తండ్రిపేరు / తల్లిపేరు / భర్తపేరు (వివాహిత అయినచో) :

3 (ఎ). చిరునామా :

(బి). ఫోన్ / సెల్ నెంబర్లు ఉత్తర ప్రత్యుత్తరమునకు :
(తప్పనిసరిగా తెలియపరచవలెను)

4. వయస్సు, పుట్టిన తేది :
   (ధృవపరిచిన అర్హత పొందిన పరీక్ష కాపీ జతచేయాలి)

5. సంరక్షకుని పేరు, (తల్లి దండ్రులు / భర్తలేనిచో) మరియు దరఖాస్తుదారునితో సంబంధం :

6. తండ్రి / భర్త / సంరక్షకుని యొక్క వృత్తి ఒక వేళ ఉద్యోగం అయినచో దాని వివరాలు :

7. తండ్రి / భర్త / సంరక్షకుని సంవత్సర ఆదాయం :
   (ధృవీకరణ పత్రం జతపరచవలయును)

8. పుట్టిన ప్రదేశం (గ్రామం / పట్టణం, మండలం / జిల్లా / రాష్ట్రం :

9. ఉత్తీర్ణులైన అర్హత పరీక్ష గ్రేడులు క్రింద పూరించవలయును :
(పదవతరగతి /తత్సమానం) 2011 మరియు
ముందు సంవత్సరములలో పాసైన అభ్యర్థుల మార్కులను
ప్రస్తుతం ఉన్న గ్రేడులలోకి మార్చి పూరించవలయును

| సబ్జక్టు | సైన్సు | గణితం | ఇంగ్లీషు | తెలుగు | సోషల్ | హిందీ | గ్రేడుపాయింట్ ఏవరేజ్ (GPA) |
|---|---|---|---|---|---|---|---|
| గ్రేడుపాయింట్ | | | | | | | |

10. షెడ్యూల్డు కులములకుగాని, షెడ్యూల్డు జాతులకు గాని, వెనుక :
బడిన తరగతులకు చెందినవారా?(సంబంధిత అధికారి నుండి
పొందిన ధృవపత్రం జతచేయాలి)

11. ఏ ప్రాతిపదికపై ధరఖాస్తు చేయడమైనది :
ఎ) డిఫెన్స్‌కోటా/పి.హెచ్/ఎన్‌సిసి/స్పోర్ట్స్ (ధృవపరచబడిన పత్రం
జతచేయాలి)

12. వరుస సంఖ్య 09 లో తెలిపిన అర్హత పరీక్ష ఉత్తీర్ణతకు ముందు, వరుసగా గత 7 సంవత్సరములలో ఏ ఏ తరగతులు ఎక్కడెక్కడ చదివారో తెలియపరచాలి. (మార్గదర్శక సూత్రాలు 10 (V) లో ఇచ్చిన విధంగా పాఠశాల(లు) ప్రధానోపాధ్యాయుల ధృవ పత్రాలను జతపర్చాలి).

| వరుస | విద్యా సంవత్సరం | తరగతి | గ్రామం | మండలం | జిల్లా |
|---|---|---|---|---|---|
| 1. | IV తరగతి | | | | |
| 2. | V తరగతి | | | | |
| 3. | VI తరగతి | | | | |
| 4. | VII తరగతి | | | | |
| 5. | VIII తరగతి | | | | |
| 6. | IX తరగతి | | | | |
| 7. | X తరగతి | | | | |

**సూచన:** మధ్యలో ఏదైనా ఆటంకములు ఏర్పడి, ఎప్పుడైన ఉత్తీర్ణత గాక చదువు ఆగిపోయిన ఎడల (అర్హత పరీక్ష కాకుండ) ఆ విద్యా సంవత్సరము లెక్కలోనికి తీసుకోబడదు.

13. జతపరిచిన డిమాండ్ డ్రాఫ్ట్ నంబరు, బ్యాంకు మరియు తేది:

## దరఖాస్తుదారుని ప్రకటన

నేను విశ్వవిద్యాలయపు నియమ నిబంధనలకు లోబడి ఉంటాను. నేను ఈ దరఖాస్తులో తెలియపరచిన విషయములు నాకు తెలిసినంతవరకు యదార్ధమని తెలియజేయుచున్నాను. నేను తెలియజేసిన విషయములో ఏదైనా తప్పు అని తెలిసిన ఎడల విశ్వవిద్యాలయం తీసుకొనబోయే ఏ చర్యలకైన బాధ్యుడనై ఉంటాను.

**దరఖాస్తుదారుని సంతకం**

---

## దరఖాస్తుదారుని తల్లిదండ్రుల లేక సంరక్షకుని ప్రకటన

దరఖాస్తుదారుడు ఆచార్య ఎన్.జి.రంగా. వ్యవసాయ విశ్వవిద్యాలయపు సాంకేతిక సంస్థలలో వ్యవసాయంలో గాని విత్తన సాంకేతిక పరిజ్ఞానము సేంద్రియ వ్యవసాయంలో గాని అగ్రికల్చర్ ఇంజనీరింగ్‌లో గాని విద్యను అభ్యసించుటకై ప్రవేశానికి అనుమతించుచున్నాను.అభ్యసించుటకై సంబంధించిన అన్ని ఖర్చులను భరించువాడను. శిక్షణకాలంలో దరఖాస్తుదారుడు / దరఖాస్తుదారుణి విద్యాలయంలో మంచి నడవడిక, ప్రవర్తనలకు బాధ్యుడనై ఉంటాను.

**తండ్రి లేక తల్లి లేక సంరక్షకుని సంతకం**

## ఫారం - 1

## గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారు తప్పనిసరిగా పూరించవలసిన ధృవీకరణ పత్రం

శ్రీ / శ్రీమతి / కుమారి ..........................................................................................

తండ్రి / భర్త / సంరక్షకుడు ..............................................................................................

ఈ పాఠశాలల్లో క్రింద తెలుపబోయే తరగతులు క్రింద వివరించిన విద్యాసంవత్సరములలో చదివారు. ఈ పాఠశాల గ్రామీణ ప్రాంతానికి (Non-Municipal area) చెందినదని ధృవీకరిస్తున్నాను.

| తరగతి | విద్యా సంవత్సరం | పాఠశాల పేరు/ గ్రామము మండలము మరియు జిల్లా | పాఠశాల ప్రధానోపాధ్యాయుని సంతకము, పాఠశాల ముద్ర |
|---|---|---|---|
| | | | |

సూచన: 1. ఈ ఫారంను కనుక సక్రమంగా పూర్తిచేయక ప్రధానోపాధ్యాయునితో ధృవీకరించకపోయినట్లయితె దరఖాస్తు అంగీకరించబడదు. దీనితోపాటు స్టడీ సర్టిఫికెట్‌లు తప్పనిసరిగా జతచేయాలి.

2. అభ్యర్థి వేరు వేరు పాఠశాలల్లో వేరు వేరు ప్రదేశాలలో చదివినచో 4సం॥లకు సరిపోవునట్లు ఆయా ప్రధానోపాధ్యాయులతో ధృవీకరించవలెను. దీనికోసం, ఆ నాలుగు సంవత్సరములకు ఒకే ఫారం-1 ఉపయోగించవచ్చును లేదా ఫారం-1ను జిరాక్సు చేసుకొని వేరు వేరు ప్రదేశాలలో చదివినట్లైతే, ఆయా ప్రధానోపాధ్యాయులచే సంతకం చేయించి రబ్బరు స్టాంపు వేయించి దరఖాస్తుకు జతచేసి పంపాలి.

## ఫారం - 2
## ర్యాగింగ్‌పై తల్లిదండ్రుల ధృవీకరణ పత్రము

మా అబ్బాయి/అమ్మాయి ర్యాగింగ్‌కు పాల్పడినట్లయిన లేదా దానికి ఉసిగొల్పినట్లయిన, మా అబ్బాయి/అమ్మాయితో పాటు మమ్మల్ని కూడా శిక్షకు గురిచేయగలరని తెలుసుకోవడమైనది.

| | | |
|---|---|---|
| **స్థలము** | **తల్లి సంతకము** | **తండ్రి సంతకము** |
| **తేది** | **తల్లి పేరు** | **తండ్రి పేరు** |

## సూచిక (దరఖాస్తుదారులు తప్పనిసరిగా నింపాలి)

1. దరఖాస్తుదారుని పేరు :
2. తండ్రి పేరు / తల్లి పేరు / సంరక్షకుని పేరు :
3. స్త్రీ / పురుషుడు :
4. (ఎ) ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు ప్రస్తుత నివాస చిరునామా (అడ్రసు) :

   (బి) ఫోన్ / సెల్ నంబర్లు ఉత్తర ప్రత్యుత్తరమునకు (తప్పనిసరిగా తెలియపరచవలెను) :
5. పుట్టిన తేది మరియు వయస్సు :
   31, ఆగష్టు 2017 నాటికి 15-22 సం॥ మధ్య ఉండాలి (31.08.1995 తరువాత మరియు 31.08.2002 లోపు జన్మించిన వారై ఉండాలి)
6. ఈ క్రింది తెలిపిన వాటిలో మీరుదేనికైన చెందితే దాని వివారాలు ఇవ్వాలి :
   ఎస్.సి / ఎస్.టి/ బి.సి.ఏ / బి / సి / డి / ఇ
7. SSC హాల్ టికెట్ నెంబర్ / గ్రేడుపాయింట్ ఏవరేజ్ :
8. డిఫెన్స్ కోటా/పి.హెచ్/ఎన్‌సిసి/ స్పోర్ట్స్ :
9. **ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్టు రూ.500/- (ఎస్.సి, ఎస్.టి మరియు అంగ వైకల్యం కలిగిన అభ్యర్ధులకు రూ.250/-) "Comptroller, ANGRAU, Guntur పేరున ఏదైనా జాతీయ బ్యాంకులో తీసుకొని దానిని పూర్తి చేసిన అప్లికేషన్‌తో జతచేసి The Registrar, Acharya N.G Ranga Agricultural University, Administrative Camp Office, Vijaya Durga Towers, M.G. Inner Ring Road, Guntur 522 509. పేరున రిజిస్టర్డ్ / స్పీడ్ పోస్ట్‌లో పంపించవలెను. <u>డిమాండ్ డ్రాఫ్ట్ జతచేయని అప్లికేషన్ పరిగణనలోకి తీసుకొనబడదు.</u>**
10. దరఖాస్తులు చేరవలసిన ఆఖరు తేది : 17.06.2017 సమయం 5.00 PM

**దరఖాస్తుదారుని సంతకం**

### కార్యాలయ ఉపయోగార్ధం (దరఖాస్తుదారులు నింపకూడదు)

| విశ్వవిద్యాలయ పరిధి | కేటగిరి | ప్రత్యేక రిజర్వేషన్ | సబ్జక్టు | గ్రేడు పాయింటులు |
|---|---|---|---|---|
| | | | సైన్సు | |
| | | | గణితం | |
| | | | ఇంగ్లీషు | |
| | | | తెలుగు | |
| | | | సోషల్ | |
| | | | హిందీ | |
| | | | గ్రేడు పాయింట్ ఏవరేజ్ | |

పరిశీలించిన వారి సంతకం

తదుపరి పరిశీలించిన వారి పూర్తి సంతకం

# ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయము

## మార్గదర్శక సూత్రాలు

## 2017 - 2018

వ్యవసాయ / విత్తన సాంకేతిక పరిజ్ఞానం / సేంద్రియ వ్యవసాయ డిప్లొమలలో రెండు సంవత్సరాలు మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగులో మూడు సంవత్సరాల డిప్లొమ కొరకు ప్రవేశము

# ఉపోద్ఘాతం

ఆంధ్రప్రదేశ్‌లోనున్న వ్యవసాయ కళాశాలలన్నియు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధమై వ్యవసాయ, తదనుబంధ విషయాలలో డిగ్రీ, మాష్టర్స్ డిగ్రీ, డాక్టరేట్ డిగ్రీలు ఇచ్చుచున్నది. గ్రామ సీమలలో నివసించే యువకులు వారు స్వయం ఉపాధి కల్పించుకోవాలనే ఉద్దేశంతోను, వారు కాలేజీలలో చేరి డిగ్రీలు చదువలేరనేఉద్దేశంతో వారికి వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞానముతో మరియు వ్యవసాయ ఇంజినీరింగ్‌లో శిక్షణనివ్వడానికి గాను పాలిటెక్నిక్‌లను ఏర్పాటు చేయడమైనది. అదీకాక, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలలో వ్యవసాయ గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలలో పని చేయడానికి సిబ్బంది అవసరం ఎంతైనా ఉన్నది. ఈ అవసరాలన్నింటిని దృష్టిలో ఉంచుకొని 1989-90 విద్యా సంవత్సరం నుండిమహబూబ్‌నగర్ జిల్లా, పాలెం లోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనాస్థానములో మొట్టమొదటి సారిగా వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రారంభించడమైనది. 1996-97 విద్యా సంవత్సరము నుండి కరీంనగర్ జిల్లా జగిత్యాలలోని ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానములో రెండవ వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రారంభించడమైనది.

ఈ విధంగా ఇప్పటి వరకు ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో రెండు సంవత్సరముల వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞాన, సేంద్రియ వ్యవసాయ డిప్లొమా కోర్సులు మరియు మూడు సంవత్సరముల అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులు ప్రారంభించబడినవి.

**విశ్వవిద్యాలయ పాలిటెక్నిక్‌లు**

| క్ర. సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరం | సీట్లసంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| 1. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | అనకాపల్లి | విశాఖపట్నం | 1999-2000 | 60 |
| 2. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | మారుటేరు | పశ్చిమగోదావరి | 1999-2000 | 60 |
| 3. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | పొదలకూరు | SPSR నెల్లూరు | 2005-2006 | 25 |
| 4. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | రెడ్డిపల్లి | అనంతపురం | 2005-2006 | 25 |
| 5. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | ఊటుకూరు | YSR కడప | 2005-2006 | 25 |
| 6. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | మడకశిర | అనంతపురం | 2007-2008 | 25 |
| 7. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | గరికపాడు | కృష్ణా | 2007-2008 | 40 |
| 8. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నంద్యాల | కర్నూలు | 2011-2012 | 25 |
| 9. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తిరుపతి | చిత్తూరు | 2011-2012 | 25 |
| 10. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | జంగమహేశ్వరపురం,గురజాల | గుంటూరు | 2011-2012 | 25 |
| 11. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | సోమశిల | SPSR నెల్లూరు | 2012-2013 | 25 |
| 12. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కలికిరి | చిత్తూరు | 2012-2013 | 25 |
| 13. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | రంపచోడవరం | తూర్పుగోదావరి | 2013-2014 | 25 |
| 14. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | రామగిరి | అనంతపురం | 2016-2017 | 40 |
| 15. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | ఘంటసాల | కృష్ణా | 2016-2017 | 40 |

**విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)**

| క.సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరం | సీట్లసంఖ్య |
|---|---|---|---|---|---|
| **1.** | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | జంగమహేశ్వరపురం, గురజాల | గుంటూరు | 2011-2012 | 25 |

**అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీషు మీడియం మాత్రమే)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | అనకాపల్లి | విశాఖపట్నం | 2013-2014 | 30 |
| 2. | పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | కలికిరి | చిత్తూరు | 2013-2014 | 30 |

**సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | చింతపల్లి | విశాఖపట్నం | 2011-2012 | 25 |

ఈ విశ్వవిద్యాలయముతో గుర్తింపు పొందిన ప్రైవేట్ వ్యవసాయం/ విత్తన సాంకేతిక పరిజ్ఞానం/ వ్యవసాయ ఇంజనీరింగ్/ సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్‌పాలిటెక్నిక్‌లు క్రింద పేర్కొనబడిన ప్రాంతాలలో కలవు.

**ప్రైవేట్ పాలిటెక్నిక్‌లు**

| క్ర.సంఖ్య | పాలిటెక్నిక్ | ప్రదేశము | జిల్లా | ప్రారంభించిన సంవత్సరం | సీట్లసంఖ్య |
|---|---|---|---|---|---|
| **వ్యవసాయ పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)** | | | | | |
| **1.** | డా॥ఎన్.ఆర్. ఆర్. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నెల్లిపర్తి | విజయనగరం | 2010-2011 | 60 |
| **2.** | బెల్లంకొండ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | పొదిలి | ప్రకాశం | 2010-2011 | 60 |
| **3.** | నోవా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | వేగవరం | పశ్చిమగోదావరి | 2011-2012 | 60 |
| **4.** | చేగొండి హరరామ జోగయ్య అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | పాలకొల్లు | పశ్చిమగోదావరి | 2012-2013 | 60 |
| **5.** | సాదినేని చౌదరయ్య అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | మద్దిరాల | గుంటూరు | 2012-2013 | 60 |
| **6.** | SBVR అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | బద్వేలు | YSR కడప | 2012-2013 | 60 |
| **7.** | పైడా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కాకినాడ | తూర్పుగోదావరి | 2012-2013 | 60 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8 | పైడా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | ద్రాక్షారామం | తూర్పుగోదావరి | 2012-2013 | 60 |
| 9. | నోవా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నూజివీడు | కృష్ణా | 2013-2014 | 60 |
| 10. | BR అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నర్సీపట్నం | విశాఖపట్నం | 2013-2014 | 60 |
| 11. | శ్రీ బుద్దాల నరసింహమూర్తి సేవా సంగమ్ | తణుకు | పశ్చిమగోదావరి | 2014-2015 | 60 |
| 12. | మెదరమెట్ల అంజమ్మ మస్తాన్‌రావు మెమోరియల్ సర్వీస్ సొసైటి | నరసరావుపేట | గుంటూరు | 2014-2015 | 60 |
| 13. | మెదరమెట్ల అంజమ్మ మస్తాన్‌రావు | ముప్పాళ్ల | గుంటూరు | 2014-2015 | 60 |
| 14. | శంకర్ ఎడ్యుకేషన్ సొసైటి | పెద్దపస్తవీది | YSR కడప | 2014-2015 | 60 |
| 15. | జి.యమ్.ఇనిస్టూట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్‌మెంట్ హెల్త్ ఎడ్యుకేషన్ సొసైటి | నంధ్యాల | కర్నూల్ | 2014-2015 | 60 |
| 16 | MPM ట్రస్ట్ | మూలపాలెం | తూర్పుగోదావరి | 2015-2016 | 40 |
| 17. | శ్రీ వేంకటేశ్వర అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | ఎచ్చర్ల | శ్రీకాకుళం | 2015-2016 | 40 |
| 18. | SS&N అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నరసరావుపేట | గుంటూరు | 2015-2016 | 40 |
| 19. | బీరం శ్రీధర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ | ఖాజిపేట్ | కడప | 2015-2016 | 40 |
| 20. | సిద్ధార్థ అకాడమి | తిరుపతి | చిత్తూరు | 2015-2016 | 40 |
| 21. | సంపతి ఎడ్యుకేషన్ సొసైటి | పుత్తూరు | చిత్తూరు | 2015-2016 | 40 |
| 22. | శారద వ్యవసాయ పాలిటెక్నిక్ | మేదరమెట్ల | ప్రకాశం | 2015-2016 | 40 |
| 23. | సాయి బాలాజి ఎడ్యుకేషనల్ సొసైటి | మార్కాపురం | ప్రకాశం | 2015-2016 | 40 |
| 24. | శ్రీ హరి ఎడ్యుకేషన్ సొసైటి | కర్నూల్ | కర్నూల్ | 2015-2016 | 40 |
| 25. | గోకుల్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | పిరిడి, బొబ్బిలి | విజయనగరం | 2015-2016 | 40 |
| 26. | శ్రీ స్వామినాథన్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కొయ్యలగూడెం | పశ్చిమగోదావరి | 2015-2016 | 40 |
| 27. | శ్రీగిరి ఎడ్యుకేషనల్ సొసైటి | వినుకొండ | గుంటూరు | 2015-2016 | 40 |
| 28. | ఆయేషా జువారియా మైనారిటి ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి | కడప | YSR కడప | 2015-2016 | 40 |
| 29. | RASS-KVK వనస్థలి | రేణిగుంట | చిత్తూరు | 2015-2016 | 40 |
| 30. | బెహర అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | ఎల్.కోట | విజయనగరం | 2016-2017 | 40 |
| 31. | ఋషి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నర్సీపట్నం | విశాఖపట్నం | 2016-2017 | 40 |
| 32. | వికాస్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నున్న | కృష్ణా | 2016-2017 | 40 |
| 33. | శ్రీ వేంకటేశ్వర అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కొల్లిపార | గుంటూరు | 2016-2017 | 40 |
| 34. | శ్రీ అభిరామ్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కనిగిరి | ప్రకాశం | 2016-2017 | 40 |
| 35. | బి.ఎస్.ఆర్. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కనిగిరి | ప్రకాశం | 2016-2017 | 40 |
| 36. | ఆల్ఫా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కనిగిరి | ప్రకాశం | 2016-2017 | 40 |
| 37 | సాయి సరస్వతి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తర్లుపాడు | ప్రకాశం | 2016-2017 | 40 |
| 38. | మహేష్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | బెస్తవారిపేట | ప్రకాశం | 2016-2017 | 40 |
| 39. | ఎన్.బి.కె.అర్. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | వాకాడు | నెల్లూరు | 2016-2017 | 40 |
| 40. | జె.సి.దివాకర్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | తాడిపత్రి | అనంతపురము | 2016-2017 | 40 |
| 41. | మునేశ్వరి అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కదిరి | అనంతపురము | 2016-2017 | 40 |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 42. | శ్రీ బాలాజీ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | వేణుగోపాలనగర్ | అనంతపురము | 2016-2017 | 40 |
| 43. | విజ్ఞాన్ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | OD. చెరువు | అనంతపురము | 2016-2017 | 40 |
| 44. | కె.వి.ఆర్. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | కొరిడేదు | కర్నూలు | 2016-2017 | 40 |

**సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ (తెలుగు మీడియం మాత్రమే)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | ఆదరణ అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | రప్తాడు | అనంతపురము | 2016-2017 | 40 |

**విత్తన సాంకేతిక పరిజ్ఞాన పాలిటెక్నిక్‌లు (తెలుగు మీడియం మాత్రమే)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | డా॥.NRR అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | నెల్లిపర్తి | విజయనగరం | 2011-2012 | 60 |
| 2. | SBVR అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | బద్వేలు | YSR కడప | 2012-2013 | 60 |
| 3. | సాదినేని చౌదరయ్య కాలేజ్ | మద్దిరాల | గుంటూరు | 2015-2016 | 40 |
| 4. | BR అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ (ప్రొవిజినల్) | నర్సీపట్నం | విశాఖపట్నం | 2015-2016 | 40 |
| 5. | నోవా అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | వేగవరం | పశ్చిమగోదావరి | 2016-2017 | 40 |
| 6. | బెల్లంకొండ అగ్రికల్చరల్ | పొదిలి | ప్రకాశం | 2016-2017 | 40 |
| 7. | N.B.K.R. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ | వాకాడు | SPSR నెల్లూరు | 2016-2017 | 40 |

**అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ పాలిటెక్నిక్‌లు (ఇంగ్లీషు మీడియం మాత్రమే)**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1 | బెల్లంకొండ పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | పొదిలి | ప్రకాశం | 2013-2014 | 30 |
| 2. | విశాఖ పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | నరవ | విశాఖపట్నం | 2013-2014 | 30 |
| 3. | పైడా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | కాకినాడ | తూర్పుగోదావరి | 2013-2014 | 30 |
| 4. | నోవా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | వేగవరం | పశ్చిమగోదావరి | 2013-2014 | 30 |
| 5. | చేగొండి హరరామజోగయ్య అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | పాలకొల్లు | పశ్చిమగోదావరి | 2013-2014 | 30 |
| 6. | శంకర్ రెడ్డి పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | బెస్తవారిపేట | ప్రకాశం | 2016-2017 | 30 |
| 7. | ఆల్ఫా పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | కనిగిరి | ప్రకాశం | 2016-2017 | 30 |
| 8. | యమ్.పి.యమ్. పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | మూలపాలెం | తూర్పుగోదావరి | 2016-2017 | 30 |
| 9. | వికాస్ పాలిటెక్నిక్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | నున్న | కృష్ణా | 2016-2017 | 30 |

**1.** మొత్తం సీట్లు

| కోర్సు | ప్రభుత్వ సీట్లు | ప్రైవేటు సీట్లు |
|---|---|---|
| వ్యవసాయం | 490 | 2060 |
| విత్తన సాంకేతిక పరిజ్ఞానం | 25 | 320 |
| అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ | 60 | 240 |
| సేంద్రియ వ్యవసాయం | 25 | 40 |

**గమనిక: రాష్ట్రం నందు ఏ ప్రాంతములోనైన ఈ విద్యా సంవత్సరం నుండి ప్రైవేట్ / యూనివర్సిటీ పాలిటెక్నిక్‌లు గాని ప్రారంభించినచో, ఈ ప్రకటన ప్రకారమే అభ్యర్థులను ఎంపిక చేసుకొనబడును. ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాలిటెక్నిక్‌లలో సీట్లు తగ్గవచ్చును లేదా పెరుగవచ్చును.**

2. **అర్హత**

**(ఎ) ఆంధ్రప్రదేశ్‌లోని అభ్యర్థులు వారి పది సంవత్సరముల చదువు కాలంలో కనీసం నాలుగు సంవత్సరములైన గ్రామీణ ప్రాంతాలలోని (నాన్ మునిసిపల్ పరిధి) పాఠశాలలో చదివిన వారు మాత్రమే దరఖాస్తు చేయాలి. దీనికిగాను దరఖాస్తు ఫారానికి జతపరచబడిన ఫారం-1 ప్రకారం వారు చదివిన పాఠశాల ప్రధానోపాధ్యాయుల వారితో పూరించి ధృవపరచాలి. ఫారం-1 పూర్తి చేయని దరఖాస్తులను తిరస్కరించబడును.**

బి. పదవతరగతి, దానికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు మాత్రమే అర్హులు. పదవతరగతి కంపార్ట్‌మెంట్‌లో ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియేట్ తప్పిన (ఫెయిలైన) అభ్యర్థులు కూడా ఈ కోర్సుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.ఇంటర్మీడియేట్ పాసైనవారు దానికంటే పై చదువులు చదివిన వారు అర్హులు కారు.

3. ఎంపిక విధానము

(ఎ) గ్రేడు పాయింట్ ఏవరేజ్ ప్రకారం విద్యార్థి యొక్క ఎంపిక నిర్ణయించబడును.

(బి) ఇద్దరు లేక అంతకంటే ఎక్కువ మంది అభ్యర్థులకు సమానమైన గ్రేడు పాయింట్ ఏవరేజ్ వస్తే వారికి సబ్జక్టులలో వచ్చిన గ్రేడు పాయింట్ ప్రకారం క్రింది విధముగా అభ్యర్థుల ఎంపిక జరుపబడును.

(i) సమాన గ్రేడు పాయింట్ ఏవరేజి వచ్చినప్పుడు మొదట సైన్సులోను, తరువాత గణితం, ఇంగ్లీషు, తెలుగు, సోషల్, మరియు హిందిలో ఉండే గ్రేడ్ పాయింట్లను బట్టి నిర్ణయించబడును.

(ii) అప్పటికీ సమాన గ్రేడు పాయింట్ ఉన్నచో అభ్యర్థి యొక్క పుట్టిన తేదీని ప్రాతిపదికగా పరిగణించబడును.

(iii) 2011 సం॥ అంతకంటే ముందు ఉత్తీర్ణులైన అభ్యర్థుల విషయంలో వారి మార్కులను ప్రస్తుతం అమలులో ఉన్న గ్రేడు పాయింట్ ఏవరేజికి మార్చబడి ఎంపిక జరుపబడును.

4. **వయస్సు**

డిప్లొమా కోర్సులో చేరబోవు అభ్యర్థి 31.08.2017 నాటికి 15-22 సంవత్సరముల మధ్య వయస్కుడై ఉండాలి. (31.08.1995) తరువాత మరియు 31.08.2002 లోపు జన్మించిన వారైయుండాలి).

**5. రిజర్వేషన్లు**

(ఎ) వెనుకబడిన తరగతుల వారికి 29 శాతం సీట్లను ఈ క్రింది విధంగా కేటాయించడమైనది.

| | | |
|---|---|---|
| వర్గము – ఎ | – | 7 శాతము |
| వర్గము – బి | – | 10 శాతము |
| వర్గము – సి | – | 1 శాతము |
| వర్గము – డి | – | 7 శాతము |
| వర్గము – ఇ | – | 4 శాతము |

(బి) షెడ్యూలు కులముల (SC) అభ్యర్థులకు 15 శాతం సీట్లు కేటాయించబడినవి.

(సి) షెడ్యూలు తెగల (ST) వారికి 6 శాతం సీట్లు కేటాయించబడినవి.

(డి) స్త్రీలకు 33 1/3 శాతం సీట్లు కేటాయించడమైనది.

(ఇ) స్వాభావికమైన అంగవైకల్యము (Physically Challanged) కల వారికి కేటాయించబడిన సీట్లు 3 శాతము.

(ఎఫ్) ఎక్స్ సర్వీస్‌మెన్, డిఫెన్స్ వ్యక్తులతో పాటు బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్, కేంద్ర రిజర్వు పోలీస్ దళం మొదలగు వారి పిల్లలకు, వారి తల్లిదండ్రులు ఆంధ్ర ప్రదేశ్‌లో 5 సంవత్సరములు నివాసమున్న వారికి కేటాయించబడిన సీట్లు 2 శాతము.

(జి) నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్.సి.సి) 1శాతము

(హెచ్) క్రీడలు 0.5 శాతము.

**6. ప్రాంత ప్రాతిపదికన ప్రాంతాల వారిగా రిజర్వు చేయబడిన సీట్లు**

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రాంత ప్రాతిపదికన 85 శాతం సీట్లు ఆ ప్రాంతం వారికి కేటాయించబడును. మొత్తం సీట్లను ఆంధ్ర, నాగార్జున యూనివర్శిటీ ప్రాంతము, శ్రీ వెంకటేశ్వర, శ్రీ కృష్ణదేవరాయ యూనివర్శిటీ ప్రాంతముల మధ్య 42:22 నిష్పత్తుల ప్రకారం పంచబడును. మిగతా 15 శాతం సీట్లు ప్రాంతముతో సంబంధము లేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన కేటాయించబడును.

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌లో 85% సీట్లు స్థానికులకు కేటాయించబడును. మిగతా 15% సీట్లు ప్రాంతముతో సంబంధం లేకుండా మెరిట్ ఆధారంగా అడ్మిషన్‌లు కేటాయించబడును.

**7. ఫీజులు**

(ఎ) ప్రభుత్వ పాలిటెక్నిక్‌లలో ప్రవేశార్హత పొందిన వారు రూ॥ 8,800/- (approximately) per annum చెల్లించవలెను. మరియు హాస్టలు ప్రవేశము కొరకు రూ॥ 11,000/- ధరావత్తు చెల్లించవలెను. కోర్సు పూర్తిఅయిన పిమ్మట సదరు ధరావత్తు తిరిగి చెల్లించబడును .

(బి) ప్రైవేటు పాలిటెక్నిక్‌లో ప్రవేశార్హత పొందిన వారు రూ॥ 29,000/- ఫీజులు మరియు హాస్టలు ప్రవేశము కొరకు రూ॥ 5,000/- ధరావత్తు చెల్లించవలయును.

**8. కోర్సు కాలపరిమితి**

(ఎ) వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞాన మరియు సేంద్రియ వ్యవసాయ కోర్సుల కాల పరిమితి రెండు సంవత్సరములు వ్యవసాయ ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సు కాలపరిమితి మూడు సంవత్సరములు ప్రతి సంవత్సరములో రెండు సెమిష్టర్లు ఉండును.

**9. పాఠ్యాంశములు మరియు భాష**

(ఎ) చదవవలసిన కోర్సులు, సిలబసు, నిబంధనలు, అకడమిక్ కౌన్సిలు నిర్ణయించిన విధంగా వుండును.

(బి) వ్యవసాయ, విత్తన సాంకేతిక పరిజ్ఞాన మరియు సేంద్రియ వ్యవసాయ కోర్సులు తెలుగు మీడియంలో మరియు అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కోర్స్ ఇంగ్లీషు మీడియంలో భోధించబడును.

**10. హాస్టలు వసతి**

ఈ కోర్సులో ప్రవేశము పొందిన వారు హాస్టల్‌లో వసతి ఉన్నంత మేరకు మాత్రమే రూములు ఇవ్వబడును. బయట వుండదలచినట్లయితే ప్రిన్సిపాల్ గారి వద్ద ముందుగా అనుమతి పొందాలి.

**11. జతపరచవలసిన ధృవ పత్రములు**

(i) 2017 మే / జూన్ నెలలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు తమ హాల్‌టికెట్ నకలు కాపీని జతపరచవలెను.

(ii) బ్యాంకు నుండి తీసిన ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్

(iii) పదవతరగతి పాస్ సర్టిఫికెట్ కాని దానితో సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత ధృవపత్రము.

(iv) వెనకబడిన తరగతులు, ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారైతే, అందుకు సంబంధించిన ధృవీకరణ పత్రం జతపరచాలి. ఈ కోటాల క్రింద దరఖాస్తు చేసినవారు, తత్సంబంధిత ప్రభుత్వ డైరక్టరేట్ వారు ధృవీకరించిన పిదప ప్రవేశ పత్రం జారీ చేయబడును.

(v) దరఖాస్తు ఫారంలో 12వ కాలమ్‌కు అవసరమైన బోనఫైడ్ స్టడీ సర్టిఫికెట్స్ జతపరచాలి.

**గమనిక:** గుర్తింపు పొందిన విద్యా సంస్థలో వేరు వేరుగా అధ్యయనం చేసిన విద్యార్థులు ఆయా సంబంధిత విద్యా సంస్థల అధిపతుల నుండి జారీ చేయబడిన ధృవీకరణ పత్రాన్నే జతపరచాలి.

(vi) గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన వారి ధృవపత్రం (ఫారం-1)

(vii) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం (Transfer Certificate)

(viii) స్వాభావికమైన ప్రతిబంధకము కలవారైతే (PH) ఆ ధృవీకరణ పత్రం

(ix) ఎక్స్ సర్వీస్‌మెన్ / సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

(x) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

(xi) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)

(xii) ర్యాగింగ్ నిమిత్తం తల్లిదండ్రుల నుండి హామి పత్రం (ఫారం-2)

(xiii) ఆదాయ ధృవీకరణ పత్రం

**12. అడ్మిషన్ జరిగే సమయంలో ఒరిజినల్ ధృవీకరణ పత్రాలను దాఖలు చేయాలి.**

అడ్మిషన్‌కై ఎంపిక చేయబడిన అభ్యర్థులు అడ్మిషన్ సమయంలో ఈ క్రింది ధృవ పత్రాలను దాఖలు చేయాలి.

(i) చదివిన స్కూలు నుండి ధృవీకరణ పత్రం

(ii) పదవ తరగతి చదివిన పాఠశాల నుండి బదిలీ పత్రం (Transfer Certificate)

(iii) బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (S.S.C) వారు జారీ చేసిన ఉత్తీర్ణత పత్రం.

(iv) అభ్యర్థులు బి.సి., ఎస్.సి., లేక ఎస్.టి. తరగతులకు చెందినవారైతే కుల ధృవీకరణ పత్రం

(v) స్వాభావికమైన ప్రతిబంధకము (PH) కలవారైతే ఆ ధృవీకరణ పత్రం.

(vi) ఎన్.సి.సి.లో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం

(vii) క్రీడలలో పాల్గొంటే ఆ ధృవీకరణ పత్రం (రాష్ట్ర / జాతీయ / అంతర్జాతీయ స్థాయి మాత్రమే)

(viii) ఎక్స్ సర్వీస్‌మెన్ / సర్వీస్‌మెన్ అయినట్టయితే ఆ ధృవీకరణ పత్రం

(ix) ఆదాయ ధృవీకరణ పత్రం

13. **దరఖాస్తు ఫారంను సంపూర్ణంగా పూరించి. ఒరిజినల్ డిమాండ్ డ్రాఫ్ట్ రూ॥ 500/-, ఎస్.సి, ఎస్.టి, PH అభ్యర్థులైతే రూ॥ 250/-, Comptroller, ANGRAU, Guntur, పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి తీసుకుని దరఖాస్తు ఫారంకు జతచేసి Registrar, Acharya N.G. Ranga Agricultural University, Administrative Camp Office, Guntur పేరున రిజిష్టర్డ్ పోస్టు / స్పీడు పోస్టులో నిర్ధిష్ట సమయం లోపల విశ్వవిద్యాలయానికి అందేటట్లు పంపించాలి.**
**డిమాండ్ డ్రాఫ్ట్ జతచేయని అప్లికేషన్ పరిగణనలోకి తీసుకొనబడదు.**

14. నిర్ధిష్ట సమయంలో విశ్వవిద్యాలయానికి చేరని దరఖాస్తు ఫారాలు గానీ, తపాలా జాప్యం వలన ఆలస్యముగా చేరు దరఖాస్తులు గానీ ఎట్టి పరిస్థితులలోనూ అంగీకరించబడవు.

15. అవసరమైన ధృవీకరణ పత్రాలను జతపరచని ఎడల దరఖాస్తు ఫారాలు నిరాకరించబడును.

16. అన్ని అడ్మిషన్లు తాత్కాలికంగా పరిగణించి, తదుపరి పరిశీలన చేస్తారు. ఏ సమయంలోనైనా అభ్యర్థుల తల్లిదండ్రులు/సంరక్షకుడు ఇచ్చిన సమాచారం సరిఅయినది కాదనిగానీ లేక తప్పుడు సమాచారం అయి, నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న ఎడల చెల్లదని నిర్ణయించినట్లయితే అట్టి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయుదురు

17. ర్యాగింగ్ (తోటి విద్యార్థులను అవమానించడం, బాధించడం వగైరా) నేరము. దీనికి పాల్పడిన వారు శిక్షార్హులగుదురు. శిక్షణ సంస్థ నుండి విద్యార్థిని నిషేదించడము గాని, తాత్కాలికముగా సంస్థ నుండి గాని, తరగతుల నుండి గాని, నిషేధించడముగాని లేక పబ్లిక్ అపాలజీతో కూడిన జరిమానా గాని ఉండును. శిక్ష స్కాలర్‌షిప్పు, ఇతర వసతులు జారీ చేయకుండుట, ఏదైనా సంఘటనలో పాల్గొననివ్వకపోవడం, పరీక్షా ఫలితములు ఆపుచేయడం, హాస్టలు నుండి గానీ, మెస్ నుండి గానీ తాత్కాలికంగా గాని, శాశ్వతముగా గానీ నిషేధము వంటివి కూడ ఉండును.

18. విశ్వ విద్యాలయం విద్యార్థులకు విద్యను నేర్పుటకు, పరిశోధన, విస్తరణ కార్యక్రమాలు చేపట్టుటకు నిర్దేశించబడినది. కాబట్టి వ్యవసాయ విశ్వ విద్యాలయం కోర్సు పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ఉపాధి కల్పించే హామీని ఇవ్వడం లేదు.

19. ప్రకటన (నోటీస్) ఇవ్వకుండ నిబంధనలను మార్చడం కానీ, రద్దు చేయటం కాని చేసే అర్హత విశ్వవిద్యాలయానికి రిజర్వు చేయబడినది.

**<u>ముఖ్యగమనిక</u>** విశ్వవిద్యాలయము మరియు విశ్వవిద్యాలయము చే గుర్తింపబడిన పాలిటెక్నిక్ ల సంఖ్య మరియు సీట్లు సంఖ్య కౌన్సిలింగ్ సమయానికి యూనివర్సిటి నిర్ణయము ప్రకారము పెరగవచ్చును లేదా తగ్గవచ్చును.

**Help line Phone Number 8008104977**
**Timings : 10.00 AM To 5.00 PM**